వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 48 శనివారం | 12 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## ఉత్తమ దర్యాప్తు అధికారిగా జితేందర్ రెడ్డి

**యూనియన్ హోమ్ మినిస్టర్స్ అవార్డుకు ఎంపిక**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఎస్బీ విభాగంలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఎం.జితేందర్ రెడ్డిని యూనియన్ హోమ్ మినిస్టర్స్ ఉత్తమ దర్యాప్తు అధికారి అవార్డుకు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జితేందర్ రెడ్డి హనుమకొండ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న 2020 జనవరి మాసంలో హనుమకొండ రాంనగర్ ప్రాంతంలో ఓ యువతిపై అత్యాచారానికి పాల్పడి అనంతరం హత్య చేసిన కేసులో ఉత్తమంగా దర్యాప్తు చేసి నిండితుడికి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా చేసినందుకు ఉత్తమ దర్యాప్తు అధికారి అవార్డు దక్కింది. జితేందర్ రెడ్డికి వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ తో పాటు పలువురు డీసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. **- వరంగల్ వాయిస్, వరంగల్**

# పశ్చిమలో పద్మ వికాసం!





**అధికార పార్టీ నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న బీజేపీ నేత**

**ప్రజా సమస్యలపై పోరాటం ఆమె నైజం**

**కాషాయం జెండా ఎగురేయడమే లక్ష్యం**

**విలువలే పరమావధిగా దూసుకెళ్తున్న రావు పద్మ**

రాణి రుద్రమ కోటలో పదునెక్కిన పోరు ఆయుధం ఆమె.. ప్రజా సమస్యలపై స్పందించే నైజం ఆమె సొంతం.. ఆమె ఓ పట్టుదల.. ఆపద అంటే అండగా నిలిచేతత్వం ఆమెది.. వీరాంగనులైన రాణి రుద్రమ, సమ్మక్క-సారక్కల పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకున్న కార్యశీలం ఆమె సొంతం. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే గొప్ప మానవతావాది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారామె. తెలంగాణ ఉద్యమంలోనూ తెగించి కొట్లాడిన తెగువ ఆమెది. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన పోరాటం చేస్తూ రాజకీయ యవనికపై చెరగని ముద్రవేస్తున్నారు. ఆమె బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ. రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూనే ప్రజల మన్ననలు పొందుతున్నారు. వచ్చే ఎన్నికల్లో పశ్చిమలో కాషాయం జెండా ఎగురేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

వివరాలు 2లో..

**- వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి**

## బీసీలకు రుణాలు కాదు.. ఎన్నికల్లో వాటా ప్రకటించు

**కోడిని చూపి కూర అమ్ముకున్నట్లు ప్రభుత్వ పథకాలు**

**రాజ్యాధికారం కోసం కదం తొక్కుతున్న బీసీలు**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ బాబు**



8లో



8లో..

## నర్సంపేటకు హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్

**జీవో విడుదల చేసిన ప్రభుత్వం**

**సీఎం కేసీఆర్‌కు పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు**

**నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలో ఏర్పాటుకు సిద్ధం**

## దారులన్నీ కోరుట్ల వైపే..

**పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి తరలుతున్న జనం**

**పోటీ పడి వాహనాలను సమకూర్చుతున్న కులస్తులు**

**పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్**

8లో





అధికార పార్టీ నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న బీజేపీ నేత

కాషాయం జెండా ఎగురేయడమే లక్ష్యం

ప్రజా సమస్యలపై పోరాటం ఆమె నైజం

విలువలే పరమావధిగా దూసుకెళ్తున్న రావు పద్మ

# పశ్చిమలో పద్మ వికాసం!







**వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ.. నిరంతరం ప్రజలకు అందుబాటు ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది. సాధారణంగా ప్రజలకు కష్టమొస్తే ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్తారు. కానీ, ఆమె అందుకు భిన్నం. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని తెలిస్తే వారి వద్దకే పరుగులు తీస్తారు. వారి కష్టాన్ని తన కష్టంగా భావిస్తారు. వారికి అండగా నిలుస్తారు. అన్నివిధాలా ఆదుకుంటారు. అయితే, కొంతమంది గోరంత చేస్తే కొండంత చెప్పుకుంటారు. ఇతరులు చేసిన పనిని కూడా తామే చేశామని గొప్పగా చెప్పుకుంటారు. కానీ, ఆమె అలా కాదు ప్రజాసేవే పరమావధిగా భావిస్తారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని చెబుతారు. కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలంటారు. ఎన్నికలప్పుడు వచ్చి వంగి వంగి దండాలు పెట్టే నాయకులను తరిమికొట్టాలని పిలుపునిస్తున్నారు.

## ఆరాచకాలపై సమర శంఖం..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పట్టున్న ఆమె ఇక్కడి ప్రజల తలలో నాలుకలా ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేస్తున్నారు. మహిళా అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఆయన అనుచరుల దందాలపై నిలదీస్తున్నారు. చెరువులు, కుంటలు, నాలాల కబ్జాలపై పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి బీజేపీ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా.. అక్రమ కేసులు బనాయించినా.. వెరవకుండా ప్రజల పక్షాన నిలుస్తున్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిలో మనోధైర్యం నింపుతున్నారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరవర్గం ఆగడాలు, ఆరాచకాలపై సమర శంఖం పూరించి ముందుకు సాగుతున్నారు. అంతేకాదు, ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో బుద్ధిచెబుతామని హెచ్చరిస్తున్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రావు పద్మ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఆ రోజు భారీ వర్షం కురిసినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో నిరసన దీక్షను విజయవంతం చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కార్యకర్తగానీ, వారి కుటుంబంలో ఎవరైనా మృతిచెందితే అక్కడికెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటున్నారు.



## వరద బాధితులకు భరోసా..

ఓరుగల్లు నగరాన్ని వరదలు అతలాకుతలం చేశాయి. వర్షాలకు ప్రజలు చిగురుటాకులా వణికిపోయారు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న జనం కోసం ఆమె ఒక సేనగా కదిలారు. పశ్చిమ నియోజకవర్గంలో వరదలతో రోడ్డున పడిన వేలాది కుటుంబాలను అక్కున చేర్చుకుని అండగా నిలిచారు. కట్టుబట్టలతో అల్లాడిపోతున్న వారికి బియ్యం, ఉప్పు, పప్పు, నూనె, వస్త్రాలతోపాటు నిత్యావసర సరకులు అందించి భరోసా కల్పించారు.

## ఇంటింటికీ బీజేపీ..

ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా రావు పద్మ పశ్చిమ నియోజవకవర్గాన్ని చుట్టేశారు. ప్రతి కాలనీ, ప్రతి ఇంటికీ వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ మహానగరంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని కరపత్రం రూపంలో ముద్రించి ఇంటింటికీ అందించారు. బీజేపీతోనే మనుగడ అంటూ ప్రజలకు వివరించారు. బీజేపీకి మద్దతుగా నిలువాలంటూ రావు పద్మ పిలుపునిచ్చారు.



## పశ్చిమలో ఆమెదే గెలుపు..

రాజకీయ పోరాటం రావు 'పద్మ'ను రాటుదేల్చింది. ప్రజాసమస్యలపై గర్జించేలా చేసింది. అధికార నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.ఓరుగల్లు బిడ్డగా బీఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై జంగ్ సైరన్ మోగించింది. ఇప్పటికే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించింది. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను వంచిస్తున్న తీరును ఎండగడుతున్నది. అయితే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా రావు పద్మకు టిక్కెట్ ఖరారు అయ్యిందని ప్రచారం జరుగుతున్నది. ఆమె పశ్చిమ బరిలో నిలిస్తే ప్రత్యర్థి ఎవరైనా చిత్తు కావాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పశ్చిమలో 'పద్మ' వికసిస్తుందని పేర్కొంటున్నారు. కాగా, ఈ నియోజకవర్గంలో కమలం జెండా ఎగురేసి పార్టీ అధిష్టానానికి కానుకగా ఇవ్వాలనే పట్టుదలతో ఆమె ముందుకెళ్తున్నారు.













## రేపే కాకతీయ వైభవ కీర్తి పురస్కారాల వేడుక

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వేయి సంవత్సరాల క్రితం విశాల కాకతీయ సామ్రాజ్యాన్ని ప్రజా రంజకంగా పాలించి కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించి కవులకు, కళాకారులకు ప్రేరణగా నిలిచిన కాకతీయ వైభవాన్ని ఈ తరానికి తెలియజేయాలన్న సంకల్పంతో రేపు ఆదివారం ఉదయం 10:30 గంటలకు కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్ దగ్గర గల నందన బంకెట్ హాలులో కాకతీయ వైభవ కీర్తి పురస్కారాలు పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా, పుడమి సాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు కార్యక్రమం నిర్వాహకులు డా. అద్దంకి రాజా శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొననున్నారని, ఈ సందర్భంగా రాజ వంశీకుల వారసులకు, ప్రాచీన కవుల వారసులకు అతిథులచే ఘన సత్కారాలుంటాయని, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 20మంది విభిన్న రంగాల్లో ప్రతిభావంతులకు కాకతీయ వైభవ కీర్తి పురస్కారాలు అందజేయనున్నట్లు అద్దంకి రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా)సంస్థ అంతర్జాతీయ సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్, పుడమి సాహితీ వేదిక- చిలుముల బాల్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు కళా రత్న- డా. ఎస్పీ భారతి, రాజవంశీకులు, ప్రాచీన కవుల వారసులతో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా- ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ రాష్ట్ర కార్యదర్శి ఎం. బాలగంగాధర్ తిలక్, అసిస్టెంట్ డైరెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ- జి లక్ష్మణ్, పౌర సంబంధాల శాఖ విశ్రాంత సూపర్ వైజర్- జి. విధుమౌళి, సీనియర్ జర్నలిస్టు- పీ.వీ మదన్ మోహన్, ఎడిటర్- వరంగల్ వాయిస్-గడ్డం కేశవమూర్తి తదితరులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సాంస్కృతిక వేడుకను జయప్రదం చేయాలని డాక్టర్ అద్దంకి రాజా ప్రకటనలో కోరారు.

## కేసీఆర్, చల్లా చిత్రపటాలకు పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నుంచి మల్లక్కపేట మీదుగా నడికూడ మండలం నార్లపూర్ గ్రామం వరకు రూ. 25కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేసినందుకు గాను కృతజ్ఞత భావంతో మల్లక్కపేట, రాయపర్తి, నార్లపూర్ బస్టాండ్ ల వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిల చిత్రపటాలకు ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటీసీ కోడెపక సుమలత కర్ణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి టచందుఊ పాలాభిషేకం చేశారు. ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి , రైతు సమన్యాయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ బొల్లే భిక్షపతి, పర్నేం తిరుపతి రెడ్డి, సర్పంచులు రావుల సరిత రాజిరెడ్డి, శనిగరపు నీల సమ్మయ్య, సమన్యాయ కమిటీ సభ్యులు బిమిడి నాగిరెడ్డి, జయపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి , రావుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు పోశాల భిక్షపతి, ఓరుగంటి రమేష్, బీఆర్ఎస్ నాయకులు కోడెపాక కుమారస్వామి , కందుల అశోక్, శనిగరపు సదానందం, కార్యకర్తలు , ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటా జాతీయ జెండా ఎగురవేద్దాం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవ్/ 75వారాల పాటు నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు ఆగస్టు 15తో ముగియనున్నాయి. చివరి కార్యక్రమంగా "హర్..ఘర్..ఘర్ తిరంగ్ యాత్రలో భాగంగా యువతకు జాతీయ జెండాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత భావం ఉట్టిపడేలా స్వాతంత్ర్య వజ్రోత్సవ్ పోరాట వీరుల స్ఫూర్తిని రగిలించేలా యువతరం జాతీయ జెండాను ఇంటింటా ఎగురవేయాలని కోరారు. దేశభక్తి పెంపొందించే కార్యక్రమంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా పండుగల్లో ఉత్సవంగా పాల్గొనడం పౌరుల విధి కావాలని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సమ్మయ్య, యువజన నాయకులు ఆన్నారి అనీల్, కడార్ల రాజు, పోత రమేష్, బుద్ధ మహేష్, పవన్పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

### బీసీ రుణాలు గొప్ప కార్యక్రమం
### చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. కుల వృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు ప్రతి పల్లె స్వయం సమృద్ధి సాధించి పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలనే నానుడిని నిజం చేస్తున్నాయి. ఇదే క్రమంలో వెనుకబడిన కుల వృత్తులను బలోపేతం చేసేందుకు బీసీ బంధు పథకం మరింత ఉపయోగపడుతుందని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల గ్రాంట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం ఎంతో సంతృప్తినిచ్చింది. వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఆయా వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కల్పిస్తుందన్నారు. తెలంగాణకు పూర్వం కేవలం 19 బీసీ గురుకులాలు, 7580 విద్యార్థులు ఉంటే, నేడు 310 బీసీ గురుకులాల్లో 2022-23లో 33స్కూళ్లను,15 డిగ్రీకాలేజీలు నూతనంగా ఏర్పాటు చేసి, పాతవాటిలో 119 జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేశామని, అన్నింట్లో కలిపి 1,81,880 విద్యార్థులు ఉన్నారని తెలిపారు. గత పాలకులకు రాని ఆలోచన, గత పాలకులు చేయని సంక్షేమం మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ గారు,అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీఓ రమేష్, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ రవీందర్, బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, రైతు సమితి కోఆర్డినేటర్లు, వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు పాల్గొన్నారు.



### చీఫ్‌విప్‌ను కలిసిన రేషన్ డీలర్లు ..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి చిలగాని మోహన్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ను బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవేతనం దిశగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల దగ్గరకు రేషన్ డీలర్లను తీసుకెళ్లి మీ సమస్యలు తీరుస్తానని తెలిపారు. ఇటీవల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా గౌరవ వేతన దిశగా ముఖ్యమంత్రికి మిమ్మల్ని తీసుకొని పోయి కల్పిస్తానని హామీ ఇచ్చారని చీఫ్ విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు వీరస్వామి, కృష్ణవేణి, గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్, బత్తుల మహేష్, ఎదులాపురం వేంకటేశ్వర్లు, కోలిపాక రాజ సాంబయ్య, వెనుకంటి విజయపాల్, రాచమల్లరాజు, జిల్లా సహాయ కార్యదర్శులు మేకల తిరుపతి, శ్రీశైలం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జోగు రాజ్ కుమార్, వై సదయ్య, కూరపాటి శ్రీనివాస్, టేకుమట్ల సతీష్, పప్పుల రామకృష్ణ, వెంకన్న, జనార్ధన్, నంద, నరసయ్య, మహిళా డీలర్లు విజయలక్ష్మి, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు, రేషన్ డీలర్లు డీలర్లు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ నారాయణను సన్మానించిన హొమియో డాక్టర్స్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన డాక్టర్ కె.నారాయణను ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్, ఐఐహెచ్ పీ ఘనంగా సన్మానించింది. శనివారం హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. డాక్టర్ నారాయణ హోమియోపతి వైద్యంలో డిగ్రీ పట్టాను పొందారు. మొదట డిప్యూటీ తహసీల్దారుగా, తహసీల్దారుగా కూడా విధులను నిర్వర్తించారు. ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందడం పట్ల సాటి హోమియో డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషన్స్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా డాక్టర్ నామసాని రాంబాబు ఎన్నిక కావడం పట్ల ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.దఈ కార్యక్రమంలో ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ రావు, అధ్యక్షుడు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ నామసాని రాంబాబు, ఉపాధ్యక్షులు డాక్టర్ పీ వీ.కమల కిషోర్, ఐహెచ్ పీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ బి.పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ వీవీ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్, ఈసీ మెంబర్స్ డాక్టర్ డి.మాధవ రావు, డాక్టర్ టి.గీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ హాజరై మాట్లాడారు. శుక్రవారం జరిగిన నూతన కాంగ్రెస్ పార్టీ అర్బన్ కార్యాలయం ప్రారంభోత్సవం, భారీ ర్యాలీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిథులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కిసాన్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఎన్ఎస్ యూఐ, సోషల్ మీడియా, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ మండలాలు అధ్యక్షులు, వివిధ గ్రామాలతో పాటు, మహబూబాబాద్ అర్బన్ పరిధిలో 36 వార్డుల నుంచి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలకు అందరి సహకారంతో ముందుకు వెళ్లి, రాబోయే ఎన్నికల్లో మానుకోటపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్సారీ, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయక్, మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, గూడూరు మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ శ్రీను నాయక్, నర్సింగ శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్లావత్ రమేశ్ నాయక్, చాంచరపు సత్తి రెడ్డి, భూక్యా శ్రీనివాస్ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి, విజయ,సూర్నెని రాము, వెంకన్న, యాకుబ్ పాషా, గౌస్, అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయండి

## పార్టీలకతీతంగా చలో కోరుట్లకు కదలి రండి
## బీజేపీ నేత డాక్టర్ వన్నాల వెంకటరమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం పద్మశాలీలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని బీజేపీ నేత డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. బీసీలలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలిలకు గుర్తింపునిచ్చి రాజకీయ అవకాశాలు కల్పించాలని, చేనేత రంగ అభివృద్ధికి అనేక ప్రోత్సాహాలు కల్పించాలి అవసరమున్నదని, రాష్ట్ర ఏర్పాటు కోసం ఎక్కువ త్యాగాలు చేయడమే కాక అత్యధికంగా నష్టపోయిన కులం పద్మశాలి అని గుర్తు చేశారు. పద్మశాలి రాజ్యాధికార సాధన కోసం చలో కోరుట్ల విజయం వంతం చేయాలని, పద్మశాలి విద్యార్థి, యువజన, మేధావి వర్గాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కదలండి! అన్ని రంగాలలో ముందుందాం. రాజకీయ పార్టీ పద్మశాలి సోదరుల ఓట్లను దండుకున్నారు. ఇకనైనా పద్మశాలీలు రాజకీయాల్లో ముందడుగు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు సంఖ్యా పరంగా ఎంత శాతం ఉన్నారో అన్ని సీట్లు చట్టసభలలో ఉండాలని, జగిత్యాల జిల్లా కోరుట్లలో ఆగస్టు 13న ఆదివారం పద్మశాలి రాజకీయ యుద్ధ భేరి సభకుపద్మశాలి సోదరులు కుటుంబ సమేతంగా లక్షలాదిగా విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. డాక్టర్ వన్నాల వెంకట్ రమణ ఆధ్వర్యంలో పద్మశాలి రాజకీయ యుద్ధ భేరి సభకి ఉదయం 9గంటలకు బయలు దేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాలతో పాటు బీజేపీ జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకన్న, 22వ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కండగట్ల మల్లికార్జున, 12వ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చంద్రమౌళి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ అపురూప రజనీష్ నేత, ప్రదీప్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం డ్రైనేజీల 'శుభ్రం'తో సాధ్యం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలో లోతట్టు వాడల్లో డ్రైనేజీలు శుభ్రం చేసే పనులు కొనసాగుతున్నాయని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు రావద్దని, జీపి పారిశుధ్య విధుల్లో భాగంగా కాంట్రాక్ట్ కూలీలతో డ్రైనేజీల పూడికతీత పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ ప్రయోగంతో దోమల వృద్ధిని అరికట్టేందుకు, డ్రైనేజీల్లో, రోడ్డుపై గుంతల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కలుషితం కానీ నీరు, కాచి చల్లార్చి వడపోసిన నీరు మాత్రమే తాగాలని, అనుమానితులు జ్వర పరీక్షలు చేసుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే బాల్క సుమన్ దళిత ద్రోహి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్థానిక అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద చెన్నూరు నియోజకవర్గంలో దళిత రైతుబిడ్డ దుర్గం బాబును బీఆర్ ఎస్ నాయకుడు రామిరెడ్డి ఫెడరెక్కలు విరిచి కట్టేసి కొడితే స్పందించలేని ఎమ్మెల్యే బాల్క సుమన్ దళిత ద్రోహి అని మొండిపడ్డారు. పక్క రాష్ట్రంలో దళితులపై చిన్న సంఘటన జరిగితే స్పందించే ఎమ్మెల్యే బాల్క సుమన్ తన నియోజకవర్గం చెన్నూరులో దళిత రైతుబిడ్డపై సొంత పార్టీ నాయకుడు అతి పాశవికంగా దాడి చేస్తే స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. దొంగల గడికి బానిస అయిన దళిత ద్రోహి బాల్క సుమన్ అని విమర్శించారు. దళిత పక్షపాతి కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని, దళితులందరూ బీజేపీ పక్షాన ఉన్నారని, గడీల పాలనను గద్దె దించే రోజులు అతి త్వరలో వస్తున్నాయని అన్నారు. దళిత రైతుబిడ్డ దుర్గం బాబుకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాష ఆధ్వర్యంలో పేద కుటుంబానికి అండగా ఉంటామని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలేపాక మార్టిన్ లూథర్, గొర్రె కోటి, మైదం వీరస్వామి,పెండ్లి లింగమూర్తి, ఒంటెల ప్రసాద్, మారుముళ్ళ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15న ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగుర వేసే కార్యక్రమంలో భాగంగా పరకాల పురపాలక సంఘం 14వ వార్డులో కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటీకి జాతీయ జెండా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దేశిని శ్రీనివాస్ గౌడ్, వార్డు అధ్యక్షుడు బండి వెంకటేష్, పట్టణ అధికార ప్రతినిధి ఎండీ మక్సూద్ ఆలీ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బీయబాని, ఆర్ పీ అల్లం రుక్మిణీ, అల్లం సాంబయ్య, రత్నాకర్, గౌడ సంఘం నాయకులు మార్క తిరుపతి గౌడ్, మార్క భిక్షపతి గౌడ్, దూలం వేణుగోపాల్ గౌడ్, వార్డు ప్రజలు దామోదర్ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్పీ గృహ నిర్బంధం అప్రజాస్వామికం



**వరంగల్ వాయిస్, పరకాల :** గ్రూప్ 2పరీక్షలు వాయిదా వేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహా నిరాహార దీక్ష చేసేందుకు పూనుకున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ భయపడి పిరికి చర్యగా ఆర్ఎస్పీని గృహ నిర్బంధం చేసిందని బీఎస్పీ పరకాల అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎల్తూరు శ్రీనివాస్ అన్నారు. పరకాలలో దీనిపై ఎల్తూరు శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేస్తూ ఖండించారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాదు నడిబొడ్డున గన్ పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్షకు పూనుకున్నందున అక్రమ గృహ నిర్బంధం చేస్తే ఆర్ఎస్పీ తన గృహంలోనే సత్యగ్రహ దీక్ష ప్రారంభించారని తెలిపారు. తెలంగాణలో తమ భవిష్యత్తు కోసం ప్రభుత్వంతో వీరోచిత పోరాటం చేస్తున్న లక్షలాది నిరుద్యోగ బిడ్డలకు సంఘీభావంగా గ్రూప్ 2పరీక్షలు మూడు నెలల పాటు వాయిదా వేయాలన్న డిమాండ్ ను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శాంతియుతంగా సత్యాగ్రహ దీక్ష చేద్దామని ప్రకటించారని అన్నారు. ఇప్పటికైనా గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని బీఎస్పీ నేతలు ఎల్తూరి శ్రీనివాస్, ఎండీ అంజాద్ బాష, నడిగూడెం మండల అధ్యక్షుడు శనిగరపు వెంకటేష్, పరకాల మండల అధ్యక్షుడు పెండ్యాల మహేందర్, వర్గాల మండల కార్యదర్శి బొచ్చు రవికుమార్, పరకాల పట్టణ నాయకులు ఏకు రవికుమార్, జిల్లెల్ల ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు కర్రె రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మల్హర్ రావు జయంతి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** స్వర్గీయ బెల్లంకొండ మల్హర్ రావు 73వ జయంతి వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని కొయ్యూరు లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి , పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరై కొయ్యూరు ప్రధాన చౌరస్తాలో గల మల్హర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ పేద ప్రజల కోసం, మండల అభివృద్ధి కోసం మల్హర్ రావు అనునిత్యం పాటు పడ్డాడని, మండలానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం తాడిచెర్ల మండలానికి మల్హర్ రావు మండలం అని పేరు మార్చిందని, పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇప్పుడున్న నాయకులకు మల్హర్ రావు జీవిత ప్రస్థానం ఒక దిక్సూచి అని, రానున్న కాలంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు జక్కు రాకేష్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, మల్హర్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మహిళ అధ్యక్షురాలు చంద్రకళ, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్ రావు, కోఆప్షన్ అయూబ్ ఖాన్, నాయకులు తాజోద్దిన్, వాల యాదగిరి రావు, కుంభం సురేష్ రెడ్డి, అజ్మీరా బాలాజీ నాయక్, సంతోషం శ్రీనివాస్, యదండ్ల రామన్న, బూడిద సదానందం, బీఆర్ఎస్ కార్యకర్తలు, మల్హర్‌రావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రుణాలు అన్ని కులాలకు అందజేయాలి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బీసీ రుణ పథకాన్ని బీసీలలోని కొన్ని కులాలకే వర్తింపజేయడం సమంజసంగా లేదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీ బంధు పథకాన్ని బీసీలలోని అన్ని కులాలకు వర్తింపజేయాలని, బీసీ రుణ పథకాన్ని మొదలు చేస్తున్నామని చెప్పి ఇప్పటివరకు చెక్కులు అందగా కొన్ని గ్రామాల్లో మండలాల్లో నియోజకవర్గాల్లో ఈ పథకం ఇంతవరకు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీ బంధు పథకాన్ని బీసీలలోని అన్ని కులాలకు వర్తింపజేసి వారికి ఆర్థిక పరంగా సహాయం అందేలా చర్యలు చేపట్టి, బీసీల అభివృద్ధి కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి బీసీలు గట్టిగా బుద్ధి చెబుతారని సతీష్ అన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ వంగపహాడ్ బీజేపీ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ తొట్టె గణేష్, గోనెల రాజు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగ్ లాల్, పీఏసీఎస్ చైర్మన్ మేరుగు రాజేష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గనిపాక విజయ్ కుమార్, 2వ డివిజన్ అధ్యక్షుడు జంగా కుమార్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు చింతం శ్రీను, మన బడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్, 2వ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకటేష్ గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మంద భాస్కర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజు, తోట శ్రీధర్, మాచర్ల అశోక్, తెట్టే సుగుణాకర్, కొండ రాజు, మునుకుంట్ల నాగరాజు, సదానందం, తెట్టే ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** గడపగడపకు ప్రభుత్వసంక్షేమ ఫలాల కార్యక్రమం తహరాపూర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశానుసారం మేరకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ఇంటింటికి అందేలా చూస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లత లక్ష్మారెడ్డి, గుర్రం అశోక్, ఇమ్మడిశెట్టి రవీందర్, పరకాల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య, తహరాపూర్ ఎంపీటీసీ గొట్టిముక్కుల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిన్న రాజేందర్, తారాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ నిర నిమ్మల మహేందర్, పాకాల ప్రతాప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేణికుంట్ల సుమన్, ఎల్ల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు రేణికంట్ల భరత్, రేణికుంట్ల రాజశేఖర్, వార్డు సభ్యులు కొమ్ముల సంతోష్, కోతాటి మహేందర్, ముత్యాల శ్రీనివాస్, ముక్కెర చిన్న సదానందం, తహరాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేత్రదానం గొప్పదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కొత్తూరు జెండాకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీమాన్ పరాంకుశం అనంతస్వామి శనివారం హఠాన్మరణం చెందారు. సమాజహితాన్ని కాంక్షించిన కుటుంబ సభ్యులు నేత్రదానం చేయాలనే సంకల్పాన్ని సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ కు తెలపడంతో ఎల్ వీ ప్రసాద్ ఐ హస్పటల్ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించ వచ్చని వారు అన్నారు. భార్య,కుమారులు, కోడండ్లు సుధాకర స్వామి సుమతి, మురళీధర స్వామి రేఖ, గోపీనాధ్ లక్ష్మి, కూతుర్లు అల్లుండ్లు విష్ణు ప్రియ సంపత్, అనిత శ్రీనివాస్, మనుమలు, మనుమరాండ్లకు, బంధువులు ఆర్.నారాయణ స్వామి, చక్రాధర స్వామి, ఎ.సంపత్ కుమార్, పి.అనీల్ కుమార్, పి.దయాకర్, శ్రీనాధ్ సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు టి.శ్రవణ్ కుమార్, టి.శ్రీనివాస్, టి.వి.స్వామి, డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, యస్,మంజుల, యన్ .శ్రీనివాస్ లకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గాపూర్‌లో సీట్ రావడం అభినందనీయం

### జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్)లో సీటు సాధించడం అభినందనీయమని మహబూబాబాద్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన జేవీ రామ్ యశ్వంతల కుమారుడు రిషిసాయితేజ కు ఇటీవల నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్, మెయిన్స్ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో దుర్గాపూర్ నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈసీఈ విభాగంలో సీటు సాధించడం అభినందనీయమని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం జేవీరామ్ వెలికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత విభాగంలో పనిచేస్తున్నారని, రిషిసాయి తేజ భవిష్యత్తులో ఇంతకంటే మంచి అవకాశాలను అందిపుచ్చుకొని తల్లిదండ్రులకు, సమాజానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గౌరవించేలా ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జేవీరామ్, యశ్వంతల బంధువులు, ఉపాధ్యాయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీతకు చేయూతనివ్వాలి



**వరంగల్ వాయిస్, ములుగు :** ఏటూరునాగారం ప్రాంతానికి చెందిన సముద్రాల సీత అనే మహిళకు చేయూతనివ్వాలని బీఆర్ఎస్ ఏటూరునాగారం బీసీ సెల్ మండల అధ్యక్షుడు బట్టు రమేష్ కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆమెకు ప్రభుత్వం ఇంటి స్థలాన్ని కేటాయించిందని, అందులో చిన్నరేకుల పైకప్పు వేసుకొని చుట్టు పరదాలు కట్టుకొని నివసిస్తున్న ఆమెకు మంచి నీటి సరఫరా, కరెంటు లేదని, అంతే కాకుండా పేదరికంతో అల్లాడుతున్న ఆమెకు దివ్యంగురాలైన ఒక కూతురు ఉన్నారని తెలిపారు. తన కూతురు సముద్రాల స్రవంతికి కనీసం పెన్షన్ కూడా రావటం లేదని, కేవలం సముద్రాల సీతకు వస్తున్న వితంతువు పెన్షన్ తోనే తన కూతురును పోషించుకుంటున్న సముద్రాల సీతను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వేడుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ ఏటూరునాగారం బీసీ సెల్ మండల అధ్యక్షుడు బట్టు రమేష్ ముందుకు వచ్చి కనీసం ఉండటానికి కూడా సరైన ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న సముద్రాల సీత కుటుంబానికి తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం

### ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ 88 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ ఎస్టీ స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ అధ్యక్షతన ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అంకిత భావంతో నాటి నుంచి నేటి వరకు సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పోరాటాల నిర్వహించే ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని భారత స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ ముష్కరుల ఆగడాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించిందని, అలాంటి సంఘంలో నేను పనిచేసి వచ్చినందుకు నాకు గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా నేటి విద్యార్థులు రేపటి భావి భారత నిర్మాతలని అట్లాంటి విద్యార్థులు చదువుతోపాటు తమ హక్కుల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థి లోకానికి సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు భాను విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మరో 3బ్లాకులు కేటాయించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరులో ఇటీవల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్కింగ్ జర్నలిస్టుల కోసం అన్నారం రోడ్డులో నిర్మించే డబుల్ బెడ్ రూమ్ లలో 5బ్లాకులు 40మంది జర్నలిస్టులకు కేటాయించారని, ఆ 5 బ్లాక్ లతోపాటు మరో 3బ్లాకులు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేసయాలని యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (యూజేడబ్ల్యూఏ) రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య కోరారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పనిచేస్తున్న బడా జర్నలిస్టుల చేతుల్లో వివక్షతను ఎదుర్కొంటున్న వర్కింగ్ జర్నలిస్టులు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జీతాలు లేకుండా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఇటీవల 5బ్లాకులు కేటాయించి 40 మంది జర్నలిస్టులకు మంత్రి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారని, 40మందిలో గతంలో కూడా బిలో ప్రావర్టీ కింద ఇండ్ల జాగాలు కొంతమంది తీసుకున్నారని, వారికి కూడా మరోసారి అందజేసి నిజమైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు మొండి చేయి చూపడం సరికాదన్నారు. వారి స్వలాభం కోసమే ఆరు నెలల క్రితం జర్నలిజం వృత్తిలో కి వచ్చిన వారి ముఖ్య అనుచరులకు, బంధువులకు మాత్రమే రెండు పడక గదుల ఇల్లు ఇవ్వాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే మాయ మాటలు చెబుతూ మంత్రిని తప్పుదోవ పట్టించేలా ప్రయత్నిస్తున్న బడా విలేకరుల విషయంలో మంత్రి పునరాలోచించుకోవాలని, ఆ ఐదు బ్లాకులతో పాటు మరో మూడు బ్లాకులు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, అంకం సురేష్, రెడ్డబోయిన దిలీప్, పున్నం సారయ్య, మహేందర్, దాసు, కుక్కల కృష్ణ, వీరాంజనేయులు, పూర్ణచందర్, శ్రీకాంత్, బొచ్చు మురళి, రమేష్, శేఖర్, పస్థం సాంబ, సోమేశ్, యాకస్వామి, ఐలయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఫాదర్ రఫెల్ చేయూత



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ఏటుకూరి ఫాదర్ రఫెల్ తన తల్లిదండ్రులైన ఏటుకూరి రాయన్న, శాంతమ్మల 41సంవత్సరాల వర్ధంతి సందర్భంగా తిమ్మరాయన్ పాడు ఎస్సీ కాలనీకి చెందిన దౌడ సుజన కుటుంబానికి మూడు లక్షల విలువ గల ఆటోను, పసునూరి సారయ్య కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చును, ఊర్లో ఉన్న బార్బర్ కు డబ్బా నిర్మించుకోవడానికి రూ.50వేలు, తన సొంత గ్రామానికి చెందిన నిరుపేదలకు తనవంతుగా దాదాపుగా రూ.10లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించి తన ఔన్నత్యాన్ని మరో మారు చాటుకున్నారు. గత ఏడాదిలో ఇదేవిధంగా హరిజన గిరిజనులకు ఇండ్లు, రోడ్లు రహదారులు నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఏటికూరి కుటుంబ సభ్యులు జయరాజ్(కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు) ప్రవీణ్, బాల జోజి (మాజీ జడ్పీటీసీ), దేవదానం, విజయ్, తామసయ్య, జయంత్ పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు మంజుల రెడ్డి సహకారం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మహనీయుల విగ్రహాల ఏర్పాటులో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజుల రెడ్డి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన ఆమె రూ.20000 విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల చరిత్ర, వారు అనుసరించిన విధానాలు, వారు చూపెట్టిన మార్గదర్శకత్వం, నేటి తరానికి ఎంతైనా అవసరం అన్నారు. కాబట్టి ఈ విగ్రహాల ద్వారా కొంతనైనా సజీవంగా వారి చరిత్రను ముందు తరాలకు అందించిన వారమవుతామని, ఆ బాధ్యతను తీసుకున్న అంబేద్కర్ సంఘ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమురయ్య, నాయకులు నాగరాజు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మంజుల రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగల అరెస్టు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాలు, తాళం వేసి ఉన్న షట్టర్లల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను సీసీఎస్, మట్వాడా, సుబేదారి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. వీరి నుంచి తొమ్మిది ద్విచక్రవాహనాలు, రూ.1.60 లక్షల నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి క్రైమ్స్ ఏసీపీ మల్లయ్య వివరాలను తెలియజేశారు. మాట్వాడా పోలీసులు అరెస్టు చేసిన వరంగల్ పోచమ్మమైదాన్ ప్రాంతానికి చెందిన బరిపట్ల సాయి మద్యంతో పాటు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో చోరీలకు పాల్పడుతూ పలుమార్లు పోలీసులకు చిక్కి జైలు జీవితాన్ని అనుభవించారు. నిందితుడిపై గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో పీడీ యాక్ట్ కూడా నమోదు చేశారు. గత సంవత్సరం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడీకి పాల్పడిన సంఘటనలో అరెస్టు చేసి జైలుకు తరలించారు. జూన్ లో జైలు నుంచి విడుదలైన సాయి మరో మారు పార్కింగ్ చేసి ఉంచిన ద్విచక్రవాహనాలతో పాటు, తాళం వేసి ఉన్న దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డాడు. మట్వాడ, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మూడు చొప్పున, హనుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్రవాహనం, సుబేదారి, మామూనూర్, హనుమకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసి ఉన్న మూడు షాపుల్లో చోరీలు చేశాడు.

మరో సంఘటనలో సుబేదారి పోలీసులు అరెస్టు చేసిన హనుమకొండ, దీన్ దయాల్ కాలనీకి చెందిన బూకరాజు సందీప్ గతంలో హనుమకొండ, పబ్లిక్ గార్డెన్స్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న ఆటోల్లో చిల్లర డబ్బులు దొంగలించి జల్సాలు చేసేవాడు. 2017 నుంచి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాటు కరీంనగర్, ఖమ్మం ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు చోరీలకు పాల్పడటంతో పోలీసులు పలుమార్లు అరెస్టు చేసి జైలుకు తరలించారు. గత మే నెలలో ఖమ్మం జైలు నుంచి విడుదలయినప్పటికీ మరో మారు వరంగల్, హైదరాబాద్ లో తాళం వేసిన ఉన్న 12 షట్టర్లలో చోరీలతో మూడు ద్విచక్రవాహనాల దొంగిలించారు. ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో 7, రఘునాథ్ పల్లి 2, మట్వాడా, హనుమకొండ, ఘన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి చొప్పున చోరీ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ ప్రాంతంలో మూడు ద్విచక్రవాహనాలు చోరీ చేశాడు. ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులకు అందిన పక్కా సమాచారంతో నిందితులు ఇద్దరు చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను విక్రయించేందుకు వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుచుండగా పోలీసులు నిర్వహించిన వాహన తనీఖీలో పోలీసులకు చిక్కారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు పాల్పడిన నేరాలను పోలీసుల ఎదుట అంగీకరించడంతో పాటు వీరు ఇచ్చిన సమాచారంలో మిగతా ద్విచక్రవాహనలు, నగదునుతో పాటు ఇతర చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పేదల అభ్యున్నతే మా ధ్యేయం

## రూ.5 కోట్లతో అద్భుతమైన అభివృద్ధి

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. శనివారం నగరంలోని 24వ డివిజన్ లో రూ 2.86 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే తన మొదటి ఏజెండాగా పని చేస్తున్నానని ప్రకటించారు. మరో రూ.2.40కోట్లతో ఇదే డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. దీంతో ఒక్క డివిజన్ లోనే రూ.5కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు అవుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే నరేందర్ ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రతి వాడలో సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుచుకుంటున్నామన్నారు. పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్, ఆర్టీఏ మెంబెర్ గోరంట్ల మనోహర్, దాచపెల్లి సీతారాం, మైనారిటీ నాయకులు సద్దాం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలను వెంటనే వాయిదా వేయాలి

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రూప్ 2 పరీక్షలను వెంటనే వాయిదా వేయాలని బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాలో గ్రూప్-2 ఎగ్జామ్ వాయిదా వేయాలని కేసీఆర్ మొండి వైఖరిని నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ శనివారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద గ్రూప్-2 ఎగ్జామ్ వాయిదా వేయాలని సత్యాగ్రహ దీక్షకు పూనుకున్నారని, ఆ దీక్షను భగ్నం చేసే ఉద్దేశంతో ఆర్ఎస్ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ ఇంటిని రాత్రి 9గంటలకే పోలీస్ అధికారులతో చుట్టుముట్టి గృహనిర్బంధం చేయడం సిగ్గు చేటని అన్నారు. గృహ నిర్బంధాన్ని నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సత్యాగ్రహ దీక్ష చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గృహ నిర్బంధం చేయడం సిగ్గు చేటన్నారు. గ్రూప్-2 ఎగ్జామ్ ను వాయిదా వేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని శనిగరపు రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మహిళా కన్వీనర్ అడ్లూరి పద్మ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజుల మణి, పరకాల నియోజకవర్గ ఇంచార్జులు పసుల వినయ్ అంబేద్కర్, అమ్మ సాంబయ్య, వరంగల్ పశ్చిమ ఇంచార్జి ఎండీ మినాజ్, అధ్యక్షులు బొట్ల నితిన్, లత, రజిత, సోరుపాక అనిల్ వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని కొంకపాక గ్రామం నుంచి షాపూర్ వరకు రూ. 2కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు శనివారం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వతగిరి మండల పరిధిలో గ్రామాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాలను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రతినిత్యం కృషి చేస్తున్నానని ఇప్పటికే ఈ గ్రామానికి



రూ.27కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశామని, ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు గోల్కొండ శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తరపున రూ.5000 ఆర్థిక సహాయాన్ని బీజేపీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య పాల్గొన్నారు.

# కేసీఆర్, పెద్ది చిత్రపటాలకు పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** గత కొన్ని సంవత్సరాల క్రితం చెన్నారావుపేట మండలంలో ఉన్న పాత ముగ్దుంపురం గ్రామాన్ని నర్సంపేటలో విలీనం చేశారు. నాటి నుంచి నేటివరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు పలుమార్లు చెన్నారావుపేట మండలంలో కలపాలని దరఖాస్తులు చేసుకున్నారు. గత ఎన్నిక సమయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం గ్రామస్తుల ఇబ్బందుల దృష్ట్యా సీఎం కేసీఆర్ కు విన్నవించి ప్రత్యేక జీవో నెం. 260 నెంబర్ ద్వారా పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేటలో విలీనం చేయాలని జీవోను విడుదల చూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, చిత్రపటాలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంది కృష్ణ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుంకరి లావణ్య, సాంబయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, మండల యువ నాయకులు కంది కృష్ణ చైతన్య, ఎంపీటీసీ మహేందర్ గ్రామస్తులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాహీర్, కార్యదర్శి పోలేపల్లి రమేష్, మాజీ అధ్యక్షుడు నాంపెల్లి మల్లయ్య, వార్డు సభ్యులు మమత, రాజు, సుంకరి సూరయ్య, యాకుబ్, మైదం బాబు, శ్రీధర్, సారయ్య, జంపయ్య, మొగిలి, పులిచేరు సమ్మయ్య, సుంకరి సాంబయ్య, చిరంజీవి, మైదం మల్లయ్య, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేరా మిట్టి-మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం తొర్రూరులో స్థానిక దుబ్బ తండాకు చెందిన మాజీ బీఎస్ఎఫ్ జవాన్ దరావత్ భాస్కర్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మేరా మిట్టి-మేరా భారత్ కార్యక్రమం చేపట్టి స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ సైనికులను సన్మానించి వారి సేవలను కొనియాడడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామంలో మట్టి సేకరించి డిల్లీలో స్వాతంత్ర్య సమర యోధుల స్మారకంగా నిర్మిస్తున్న స్మృతివనంలో కలిపి వారి సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు రేపు దేశ వ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేసి ఈ మహోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. దేశ సరిహద్దు లో తమ ప్రాణాలను అడ్డు పెట్టి మన ప్రాణాలను రక్షిస్తున్న సైనికుల సేవలు మరువలేనివి, వెలకట్టలేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, వినయ్ శర్మ, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న గ్యాప్ కూడా ఇవ్వడం లేదు



మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా కూడా ఇప్పటికి కూడా బిజీగానే ఉంది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా తమన్నా కెరీర్ ఆశాజనకంగా లేదని, కమర్షియల్ గా సక్సెస్ లు దక్కడం లేదని.. ఆమె పనై పోయిందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ అందరి అంచనాలు తారుమారు చేస్తూ బిజీగా ఉంది. సక్సెస్.. ఫ్లాప్ లతో సంబంధం లేకుండా తమన్నా వరుసగా సినిమాలు, సిరీస్ లతో దూసుకు పోతుంది. సినిమాల్లో ఛాన్స్‌లు తక్కువ ఉన్న సమయంలో సిరీస్‌ల్లో మరియు మ్యూజిక్ ఆల్బం ల్లో కూడా మిల్కీ బ్యూటీ తమన్నా నటిస్తూ ఉంది. తాజాగా భోళా శంకర్ మరియు జైలర్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జైలర్ సినిమాలో ఈమె పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. భోళా శంకర్ సినిమా కూడా ఈమె కెరీర్‌కు పెద్దగా హెల్ప్ అయింది లేదు. అయినా కూడా మిల్కీ బ్యూటీ తమన్నా బిజీ గానే ఉంది. నిన్న మొన్ననే ఆ రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తమన్నా వెబ్ సిరీస్‌తో రెడీ అవుతోంది. ఆఖ్రీ సచ్ అనే వెబ్ సిరీస్ తో తమన్నా ఈనెల 25న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఢిల్లీలోని బురారీ మరణ ఘటన ఆధారంగా రూపొందించిన ఈ వెబ్ సిరీస్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా విడుదల అయిన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ రావడంతో సిరీస్ మంచి స్పందన దక్కించుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. రాబీ గ్రేవాల్ దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ లో అవిషేక్ బెనర్జీ, శివాని నారంగ్, కృతి విజ్, సంజీవ్ చోప్రా, రాహుల్ బగ్గా, నిఖిల్ నంద వంటి ముఖ్య నటీ నటులు నటించారు. ఈ సిరీస్ లో తమన్నా పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందనే టాక్ వినిపిస్తుంది. ఈ సిరీస్ విడుదల అయిన వెంటనే తమన్నా మళ్లీ సినిమాలు, సిరీస్ లతో రెడీగా అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి మిల్కీ బ్యూటీ తమన్నా చిన్న గ్యాప్ కూడా ఇవ్వడం లేదు. సీనియర్ హీరోయిన్స్ లో ఇంత బిజీగా ఉండటం కేవలం తమన్నాకే చెల్లింది అంటూ ఆమె అభిమానులతో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు ఇకా మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు. ఇదే జోష్ తో కొనసాగితే మరో అయిదు ఆరు సంవత్సరాల పాటు తమన్నా వినోదాన్ని పంచే అవకాశాలు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# నిరాశాజనకంగా భోళాశంకర్ కలెక్షన్లు

మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ సినిమా శుక్రవారం రోజు గ్రాండ్ గానే విడుదలయింది. ఇక ఈ సినిమాకు విడుదల కంటే ముందే కాస్త తక్కువ అంచనాలు ఏర్పడ్డాయి. ముందుగా ట్రైలర్ సాంగ్స్ టీజర్ ఏది కూడా అనుకున్నంత స్థాయిలో అయితే పాజిటివ్ బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ఇక ఈ సినిమాకు సంబంధించిన బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ ఏ విధంగా ఉంటాయి అనే చర్చ ముందు రోజు నుంచి కొనసాగుతోంది. సినిమా టాక్ అయితే చాలా దారుణంగా రావడంతో తప్పకుండా ఆ ప్రభావం బాక్సాఫీస్ పై పడుతుంది అని అందరూ ఉహించిందే. ఇక మొదటి రోజు ఈ సినిమా ఎలాంటి షేర్ కలెక్షన్స్ అందుకుంది అనే వివరాల్లోకి వెళితే, ఏరియాలో వైజ్ గా కలెక్షన్స్ ఈ విధంగా ఉన్నాయి. నైజాం ఏరియాలో 4.51 కోట్లు, సీడేడ్ లో 2 కోట్లు, ఉత్తరాంధ్రలో 1.84 కోట్లు, ఈస్ట్ లో 1.32 కోట్లు, వెస్ట్ లో 1.85 కోట్లు, గుంటూరులో 2.08 కోట్లు, కృష్ణ ఒక కోటి, నెల్లూరులో 73 లక్షలు వచ్చాయి. ఇలా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో భోళా శంకర్ సినిమా మొదటిరోజు 15.38 కోట్లు షేర్, 22.20 కోట్లు గ్రాస్ రాబట్టింది. ఇక కర్ణాటక అలాగే రెస్ట్ ఆఫ్ ఇండియా చూసుకుంటే అటు నుంచి కోటికి పైగానే షేర్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక ఓవర్సీస్ లో భోళా శంకర్ 1.95 కోట్లు మాత్రమే రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా అందుకున్న కలెక్షన్స్ 18.38 కోట్లు షేర్, 28.54లో గ్రాస్ మాత్రమే. ఈ మధ్యకాలంలో మెగాస్టార్ చిరంజీవి సినిమాలలో అతి తక్కువ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో భోళా సినిమా టాప్ లో నిలిచింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా చేసిన ప్రీ రిలీజ్ బిజినెస్ 79.60 కోట్లు. ఇక బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కావాలి అంటే సినిమా తప్పనిసరిగా 80 కోట్లకు పైగానే షేర్ కలెక్షన్స్ అందుకోవాలి. కానీ మొదటి రోజు చాలా తక్కువగా ఈ సినిమా 18 కోట్ల రేంజ్ లోనే షేర్ కలెక్షన్స్ రాబట్టింది అంటే ఇంకా బాక్స్ ఆఫీస్ వద్ద సక్సెస్ కావాలి అంటే 62.12 కోట్లు రాబట్టాలి. శనివారం ఆదివారం ఎంతో కొంత సినిమాకు కలెక్షన్స్ అయితే వస్తాయి. కానీ మొదటి రోజు వచ్చినంత రాకపోవచ్చు. ఇక సోమవారం నుంచి అసలు పరీక్ష మొదలవుతుంది. మరి మిగతా 60 కోట్లలో సినిమా ఎంతవరకు వెనక్కి తీసుకు రాగలుగుతుందో చూడాలి.

## హాస్టల్ కుర్రాళ్లు



కన్నడంలో సూపర్ హిట్ అయిన కేజీఎఫ్, కాంతార సినిమాల తర్వాత అదే రేంజ్ లో విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రం 'హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే'. ఈ సినిమా తక్కువ సమయంలోనే రికార్డు స్థాయి వసూళ్లు సాధించి అన్ని భాషల ఇండస్ట్రీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించడంతో పాటు జాతీయ మీడియా దృష్టిని కూడా ఆకర్షించింది. ఈ సినిమా రీమేక్ రైట్స్ అన్ని భాషల్లో కూడా హాట్ కేక్ మాదిరిగా అమ్మడు పోయింది. తెలుగు లో రీమేక్ కు ప్రముఖ ఫిల్మ్ మేకర్స్ హడావుడి చేశారు. కానీ రీమేక్‌ల విషయంలో ఈ మధ్య కాలంలో ఉన్న విమర్శలు వస్తున్న ఫలితాల నేపథ్యంలో రీమేక్ కంటే డబ్బింగ్ చేసి విడుదల చేయడం ఉత్తమం అనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే డబ్బింగ్ పనులు పూర్తి చేసిన ఈ సినిమాకు హాస్టల్ కుర్రాళ్లు అనే టైటిల్ ను కన్ఫర్మ్ చేశారని కూడా సమాచారం అందుతోంది. తల్లిదండ్రులకు దూరంగా ఉండే హాస్టల్ కుర్రాళ్ల ఎమోషన్స్ ను చక్కగా చూపించిన సినిమా ఇది. డబ్బింగ్ చేసినా కూడా ఈజీగా పాతిక కోట్ల వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. కుర్రాళ్లకు బాగా కనెక్ట్ అయ్యే ఈ సినిమాను తెలుగు లో ఆగస్టు 25వ తారీకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు.

# దూసుకుపోతున్న జైలర్



రెండు రోజుల కిందట రిలీజైన జైలర్ సినిమాతో రజనీ మాములు కంబ్యాక్ ఇవ్వలేదు. గాయపడిన సింహం నుంచి వచ్చే శ్వాస గర్జన కన్నా భయంకరంగా ఉంటుంది అనే రేంజ్‌లో సూపర్ స్టార్ జైలర్‌తో బౌన్స్ బ్యాక్ అయ్యాడు. ఒక్క తమిళంలోనే కాదు తనకు సాలిడ్ మార్కెట్ ఉన్న తెలుగులోనూ మాస్ కంబ్యాక్ ఇచ్చాడు. పైగా శుక్రవారం రిలీజైన భోళా అటు ఇటుగా రివ్యూలు తెచ్చుకోవడంతో ఈ సినిమాకు తెలుగులో సాలిడ్ రేంజ్‌లో కలెక్షన్‌లు వస్తున్నాయి. తొలిరోజే దాదాపు ఇక్కడ రూ.15 కోట్లు కొల్లగొట్టి చాలా రోజల తర్వాత టాలీవుడ్‌లో తన క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో నిరూపించాడు. ఇక ఈ సినిమాలో రజనీకు సమానంగా ఎలివేట్ అయిన మరో రెండు పాత్రలు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్. పేరుకు గెస్ట్ అప్పియరెన్సే అయినా.. వీళ్ల చూపిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. వీళ్ల ఎంట్రీకి ఈలలు గోలలతో థియేటర్‌లు దద్దరిల్లిపోయాయి. కాగా అలాంటి ఓ పవర్ ఫుల్ రోల్ కోసం నెల్సన్, బాలయ్యను అనుకున్నాడట. కానీ కథానుగుణంగా ఆ క్యారెక్టర్‌ను సరిగ్గా డిజైన్ చేయలేకపోవడంతో ఆయన్ను సంప్రదించలేక పోయానని నెల్సన్ స్వయంగా చెప్పాడు. అంతేకాకుండా భవిష్యత్తులో బాలయ్యతో సినిమా కూడా చేస్తానేమో అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో రజినీ రిటైర్డ్ పోలీస్ అధికారిగా కనిపించాడు. ఓ వైపు పదేళ్లుగా సాలిడ్ హిట్టు లేని రజనీకి, మరో వైపు బీస్ట్‌తో భారీ ఫ్లాప్ మూటగట్టుకున్న నెల్సన్‌కు ఈ సినిమా మంచి కంబ్యాక్ అయింది. జైలర్ తొలిరోజే దాదాపు రూ.90 కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టింది. ఇక రెండో రోజు రూ.60 కోట్లు కలెక్ట్ చేసి మొత్తంగా రెండు రోజుల్లోనే రూ.150 కోట్ల క్లబ్‌లోకి అడుగపెట్టి ఔరా అనిపించింది.

# బీసీలకు రుణాలు కాదు.. ఎన్నికల్లో వాటా ప్రకటించు

**కోడిని చూపి కూర అమ్ముకున్నట్లు ప్రభుత్వ పథకాలు**

**రాజ్యాధికారం కోసం కదం తొక్కుతున్న బీసీలు**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన బీసీ బంధు కాదు.. రాజ్యాధికారంలో వాటా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల నిరసన కార్యక్రమంలో జిల్లా బీజేపీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని కాశిబుగ్గ సెంటర్ వరకు మౌనప్రదర్శన చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అహనా పెళ్ళంట సినిమా తరహాలో కోడిని కట్టేసి కోడి కూరను ఊహించుకుని భోజనం చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ..

కేసీఆర్ ఆచరణకు సాధ్యం కాని పథకాలు పెట్టి ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని తెలంగాణ ప్రజానీకం గమనించాలని కోరారు. ఇన్ని యేండ్లు లేనిదీ ఎన్నికల ముందు బీసీలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్లలో బీసీలకు విడుదల చేసిన నిధులు ఎంతో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కేంద్రం ప్రభుత్వం నిధులను దారి మళ్లించి ఉచిత పథకాలని చేపట్టి అహనా పెళ్ళంట సినిమాలో కోట శ్రీనివాస్ కోడిని చూపెడుతూ కూర తిన్నట్లు కేసీఆర్ ఆ బంధు.. ఈ బంధు అంటూ పేపర్లలో ఫోటోలకు పోజులిస్తున్నారని ఎద్దేవా చేశారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఇంటిపేరు చెప్పి కాపు అంటాడు.. మరొక జన్మ వస్తే ముసల్మాన్ గా పుడతానంటారు..కేసీఆర్ దొర కుటుంబంలో ఇంటి సభ్యుడనని ప్రకటించుకుంటారు..ఎక్కడి పాట అక్కడ పాడుతూ కేటీఆర్ కే మస్కా కొడుతున్నాడన్నారు. నరేందర్ నిజంగా బీసీ బిడ్డయితే వరంగల్ తూర్పులో ఉన్న 15 బీసీ కులాలకే కాకుండా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే లక్ష రూపాయల రుణాలు ఇప్పిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కుసుమ సతీష్ చాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో వన్నాల వెంకటరమణ, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, కనుకుంట్ల రంజిత్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మద్దతుగా ఎస్సీ మోర్చా, మహిళా మోర్చా, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# దారులన్నీ కోరుట్ల వైపే..

**పద్మశాలి రాజకీయ యుద్ధబేరికి తరలుతున్న జనం**

**పోటీ పడి వాహనాలను సమకూర్చుతున్న కులస్తులు**

**పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి కులస్తులంతా పెద్ద మొత్తంలో తరలుతున్నారు. పోటీ పడి వాహనాలను సమకూర్చడంతో కనీ వినీ ఎరుగని రీతిలో జనం తరలేందుకు సిద్ధపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సభను సక్సెస్ చేసేందుకు అన్ని వర్గాల నేతన్నలు ప్రత్యేక చొరువ చూపుతున్నారు. ఇదిలా ఉండగా వరంగల్ జిల్లాలోని పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారితోపాటు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, చేనేత కార్మికులు, పరపతి సంఘాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆదివారం పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభకు తరలిరావాలని రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ పిలుపునిచ్చారు. వరంగల్ కొత్తవాడ జంక్షన్ లోని స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద శనివారం వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభకు సంబంధించిన పోస్టర్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుండు ప్రభాకర్ పద్మశాలి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ విజయవంతానికి వరంగల్ జిల్లాలోని పద్మశాలి లందరూ భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, కార్పొరేటర్లు మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గుండేటి నరేంద్ర కుమార్, గుండు చందన పూర్ణచందర్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, మాజీ కార్పొరేటర్ రామా బాబురావు, పద్మశాలి సంఘం నాయకులు నందాల చందర్ బాబు, చిప్ప వెంకటేశ్వర్లు, బేతి అశోక్ బాబు, మార్గం ఎల్లయ్య, కొలిపాక మదనయ్య, గుండు రవి ప్రసాద్, అనిల్ కుమార్, కుచన ఓదేలు, కటకం విజయ్ కుమార్, ఎలిగొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ ప్రభుత్వం, వరంగల్ జిల్లా చేనేత, జౌళిశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కొత్తవాడలో పద్మశాలీలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక శాసన సభ్యుడు నన్నపునేని నరేందర్ తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అంతకు ముందు చేనేత వస్త్రాల స్టాల్ ను పరిశీలించిన మేయర్ చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం నిర్వాహకులు మేయర్ ను శాలువాతో సత్కరించి మేమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ రాఘవ రావు, డీఓ బొట్టు వెంకటేశ్వర్లు, సుదీర్, సునీత, హైమవతి, డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ యెలుగం రవిరాజ్, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పంతగాని శ్రీనివాస్, యెలుగం పెద్ద భద్రయ్య, చిన్న భద్రయ్య, చిన్న కొమురయ్య, కొలిపాక మదనయ్య, అడిగోప్పు సంపత్, కూచన ఓదెలు, సంపత్, గుత్తికొండ తిరుపతి, యెలుగం శ్రీనివాస్, చేనేత జేఏసీ నాయకులు కటకం విజయ్ కుమార్, శామంతుల శంకర్ లింగం, కోడూరి రమేష్, ఆకునూరి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటకు హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్

**సీఎం కేసీఆర్ కు పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు**

**నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలో ఏర్పాటుకు సిద్ధం**

**వరంగల్ వాయిస్, నర్సంపేట :** నర్సంపేటలో రాష్ట్ర స్థాయి హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ (ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం) ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెంబర్ 31 ను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గజ్వేల్ నియోజకవర్గం ములుగులోని కొండా లక్ష్మన్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీకి అనుసందానంగా నర్సంపేటలో రాష్ట్ర స్థాయి హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో అశోక్ నగర్ లో దీనిని ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ అక్కడ అటవీ స్థలం విషయంలో కాస్త ఇబ్బంది రావడంతో నల్లబెల్లి మండలం కన్నారావుపేటలోని సర్వే నెంబర్ 58లో ఈ సెంటర్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. మిర్చీతో పాటు పసుపు, కాయగూరలు, మామిడి, జామ, నిమ్మ, అరటి, అంగూర, ద్రాక్ష వంటి పండ్లతోటలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు పరిశోధన, సీడ్ తయారీకి ఈ సెంటర్ ద్వారా అవకాశం దొరికనుంది. రాష్ట్రంలో పండే అన్ని పంటలకు ఇక్కడ పరిశోధన చేసే వీలుంటుంది. సీజనల్ వ్యాధులు అరికట్టడంతోపాటు మన ప్రాంతంలోనే మంచి సీడ్ ఉత్పత్తికి నర్సంపేట నియోజకవర్గం నెలవుకానుంది. భవిష్యత్తులో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు కూడా అవకాశం లభించనుంది. సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజానికి హాని చేసే వ్యక్తులపై పీడీ యాక్ట్

**పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చట్ట వ్యతిరేక కార్యకలపాలతో పాటు సమాజానికి హాని కలిగించే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పీడీ యాక్ట్ అమలు తీరుపై శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా ఇప్పటి వరకు నమోదు చేసిన పీడీ కేసుల వివరాలతో పాటు, ప్రస్తుతం పీడీ యాక్ట్ కింద జైలుకు వెళ్ళి వచ్చిన వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులు, పోలీస్ స్టేషన్ల వారిగా పీడీ యాక్ట్ నమోదు చేయాల్సిన నిందితుల వివరాలపై సీపీ అధికారులతో సమీక్ష జరిపారు. భూకబ్జాలు, గంజాయి విక్రయదారులు, వైట్ కాలర్ నేరగాళ్ళు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లలకు సంబంధించి గతంతో పాటు ప్రస్తుత నేర చరిత్రపై పూర్తి సమాచారాన్ని సేకరించాలని, అలాగే పోలీస్ స్టేషన్ల వారిగా ఇలాంటి నేరగాళ్ళ సమాచారాన్ని సేకరించి పీడీయాక్ట్ నమోదుకు ఉన్న సాధ్యాసాధ్యాలను సంబంధిత అధికారులతో చర్చించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డీసీపీ మురళీధర్, ఏసీపీలు రమేష్ కుమార్, మధుసూధన్, మల్లయ్యతో పాటు ఇన్ స్పెక్టర్లు, ఎస్సైలు, పీడీయాక్ట్ సెల్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్, సీసీఎస్, టాస్క్ ఫోర్స్, సీసీఆర్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన చీఫ్ విప్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణంలో శనివారం నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 108ఉద్యోగులకు వేతనాలు పెంచినందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్ కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 108ఉద్యోగుల సేవలను మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు పరిష్కారం జరిగేలాగా కృషి చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్. శివకుమార్, ఈఏంఈ రాము, చంద్రశేఖర్, నర్సింగ్, సుంచ కృష్ణ, కటపుర్ రాజు, టోనీ, బొట్టు రాజు, బాలాస్వామి, మర్యాల కృష్ణ, మహ్మద్, 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ నాయక్, ఎస్ కే స్వామి, కుంట రవి, దస్తగిరి, శివ, సోమేశ్వర్, వేణు, అశోక్ రెడ్డి, ఎస్.సారంగపాణి పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com